


# ఇచ్చట టైపు చేయబడును



— శ్రీ. కె. సుమలక్ష్మి

'ఇది నాలుగు కాపీలు తీసిపెట్టాలండీ. వన్ ప్లస్ త్రీ. రేటు వద్దు. ఒదిలెయ్యండి. నేను తరవాత పూర్తిచేసుకుంటా," నంటూ వచ్చాడు సుందరం - ఇరవైయేళ్లు నిండని ఒక యువకుడు.

మా ఇన్‌స్టిట్యూట్‌కి ఇతడిదివరకు మూడు నాలుగుసార్లు వచ్చాడు. అంటే - స్కూలు చదువు అయాక ఉద్యోగం వెతుక్కుంటూ అప్లికేషన్లు టైపుచేసి పెట్టమంటూ వచ్చేవాడు. కనుక బాగా ఎరిగున్న ముఖమే. కాగితం చూసి అడిగాను, "ఏమిటిది ? జాయిన్ అయిందెప్పుడు ? అప్పుడే వదిలేస్తున్నారే ?"

"కాదులెండి. ఈ ఉద్యోగం నాకు బొత్తిగా సరిపడలేదు. ఒదిలెయ్యక తప్పదు."

"అటైతే మరి, ఏదైనా వేరే చూసుకున్నారా ?"

"ఇంకా లేదు. ఇటుపైన చూడాలి. అందాకా..." అని మాటలు నమిలాడు.

"ఈపాటిదానికి నాలుగు కాపీ లెందుకని ?".

"మా అన్నయ్యా లిద్దరికీ పంపించి వాళ్ల సలహా కూడా తీసుకోవాలి."

"రెండురోజులు ఓపికపట్టండి తప్పకుండా టైప్ చేసిస్తా. మిషన్లకిప్పుడు ఓవర్‌హాలింగ్ అవుతున్నది. తరవాత రిబ్బన్లు కూడా కొత్తవి వెయ్యాలి. మీరు మాకు పాతఫ్రెండ్సేగా, మీ పని చెయ్యడం కందేనా ?".

ముఖం కాస్తా చిన్నబుచ్చుకుని, కాగితం పట్టుకు వెళ్లిపోయాడు

* * *

"ఏమిటమ్మా జయా ! నీ పని నాకేం అంతుపట్టలేదు. ఈ పచ్చి అబద్ధాలేమిటి ? వచ్చిన మనుషుల్ని తిరగ్గొట్టెయ్యడమేమిటి ?" అనడిగింది, ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్న కృష్ణవేణి.

"నీకు తెలీదు నా తత్వం. నన్నే కాదు, నా టైప్‌రైటింగ్ మెషిన్‌ని కూడా నువ్వు అర్థంచేసుకోలేవు. నా మెషిన్ జాయినింగ్ ఆర్డర్సే కాని, రెజిగ్నేషన్సూ, రిలీవింగ్ లెటర్సూ టైప్ చెయ్యదు"

"మరీ వింత విషయం చెబుతున్నావే ? నువ్వు మామూలు మనిషివి, నీది మామూలు మెషిను అనే అనుకుంటున్నాను. ఇన్నాళ్లబట్టీ "

"నా కథ వింటే నీకిలా ఆశ్చర్యం కలగదు," అంటూ నే చెప్పుకుపోతున్నా, కృష్ణవేణి వింటున్నది—

"మా పెద్ద లెవ్వరికీ అంటని చదువు

నాకు మట్టుకు అబ్బుతుందా అని ఒక ఫీలింగు, చిన్నప్పటినించీ, ఎలాగో ఇంగ్లీషు చదువులో పెట్టారు మావాళ్లు. అన్నీ నెట్టుకువచ్చాగాని, లెక్కలు మట్టుకు యమగండం.

అయితే - నా అదృష్టంకొద్దీ, నేను ఫోర్త్‌ఫారంకు వస్తాననగా మా స్కూల్లో టైప్‌రైటింగ్ షార్ట్‌హాండ్ ఆప్షనల్సుగా ప్రవేశపెట్టారు. జన్మలో లెక్కలు రావనుకున్న లోటు దీంతో తీరిపోయింది. ఈ సబ్జక్ట్సు రెండూ నాకు చాలా సరదాగా ఉండేవి. స్కూల్ ఫైనల్‌లో (పబ్లిక్) నమ్ముతావో లేదో - నాకు టైప్‌రైటింగ్‌లో 98 పర్సెంటు. మరీ బాగుండదని ఆ రెండు మార్కులూ తగ్గించినట్టుంది ఎగ్జామినర్ !!

"మరి లెక్కల్లో !" అనడిగింది కృష్ణవేణి.

నవ్వుతూ చెప్పా : "బాడీగార్డు మార్కులు -8-"

"టైపు మార్కులు చూసి మురిసి పోతున్నావు, బాగానే వుంది, అటయితే, నవుకరీ యత్నమేం చేయలేదా ? అవసరంలేదు కామోసు..."

"అదే, సొంతంగా చెప్పనీ.

— పేసవగానే ఉద్యోగం దొరికే కాలమా ఇది ? ఈ సంగతి తెలిసే మా నాన్నగారు వాయిదా పద్ధతిని 'రాయల్' మిషను కొనిచ్చారు. ఉద్యోగ ప్రయత్నానికైతే పెద్ద మార్కులు రాలేదని బాధపడలి. నాకా బాధ లేదుగా.

రెండేళ్లనాడు ఈ బోర్డు తగిలించి నప్పటినించీ బోలెడంత పని వస్తూంది. అనుకున్న టయిముకి నీట్‌గా చేసి ఇవ్వడంవల్ల కాతాదారులు పెరిగారు. నా మిషన్ బాకీ తీరిపోగా, కొంత మిగి లింది కూడా. ఆ సొమ్ముతోనే - ఇప్పుడు నువు పనిచేస్తున్న ఆ సెకండ్ హాండ్ 'రెమింగ్టన్' కొనగలిగాను.

ఎందిరికో అప్లికేషన్లు కొట్టిస్తాను కదా, అందులో ఉద్యోగం దొరికిన వాళ్లు సంతోషం కొద్దీ అయిదో, పదో అదనంగా ప్రెజంటేషన్ ఇవ్వడం కూడా కద్దు. ఇన్‌స్టిట్యూట్ పెట్టి నప్పటినించీ నాకొక్కటే కోరిక - నేను అప్లికేషన్లు టైపు చేసిపెట్టిన అందరికీ ఉద్యోగాలు రావాలి, నాకు చేతినిండా పనివుండాలి అని. వాళ్లకి ఉద్యోగం దొరికితే, నాకు దొరికినట్టే సంతోషించే దాన్ని.

ఇంకోటి - మన వూరు రైలుపేటలో చిరకాలంగా ఒక ఇన్‌స్టిట్యూట్ ఉన్నది గదా ! అక్కడ నేర్చుకునే విద్యార్థులే జాబ్ వర్క్సు కూడా చేస్తారట. యజ మాని పరమ బద్ధకస్తుడంటారు. కనుక, దూరాభారమైనా. మన రేట్లు ఎక్కువని తెలిసినప్పటికీ కాతాదార్లు ఇటు మళ్లు తున్నారు.

పైగా ఆ విద్యార్థులు, తెచ్చిన

కాగితం చూసి స్త్రైపు చెయ్యడమే గ
ఇక్కడిలాగా స్వంతంగా అప్లికేష
రాసిపెట్టలేరుట. అందుకనే అంద
మన దగ్గిరకి రావటం. కోరిన పని నె
వేరిన వాళ్లలో ఒక మూఢనమ్మ
ఏర్పడి, మన ఇన్‌స్టిట్యూట్‌లో స్త్రై
కొట్టిస్తే పని జయమయినట్టే అనే భావ
చాలామందిలో అల్లుకుపోయింది.

అలాంటి నమ్మకం కలవాళ్లల
ఇందాకా వచ్చిన అబ్బాయి సుందర
ఒకడు.

"ఎంత మంచికథ చెప్పావు జయా! నీ స్వయంకృషి, స్వతంత్ర ఉపాధికి నువు చేసుకున్న సాధన చూస్తే, ఎంతో మందికి వరవడి పెట్టినట్టనిపిస్తుంది," అంటూ నా మాటలకు కృష్ణవేణి ఎంతో ప్రోత్సాహకరంగా ఊ కొట్టింది

*     *     *

వారంరోజుల తర్వాత ఒకనాడు—

ఆ పిల్లవాడు - సుందరం మళ్లా వచ్చాడు. ఈమాటు చేతిలో కాగితాల బొత్తి దండిగా ఉన్నది. ముఖం కలకల్లాడుతూవుంది. చలాకీగా ఉన్నాడు.

"ఆ రోజున మనస్సు బాగులేక నేను చాలా తొందరపడ్డానండీ. మీరు నిదానించి నన్ను కాపాడారు. చాలా థేంక్స్. అంతా మీ చలవ.

అకారణంగా నామైన వచ్చిన నింద



పో లి

'కాదు' అని ఇప్పుడు రుజువయింది. నేను నిర్దోషినని తేలిపోయింది.

ఇప్పుడు మా ఆఫీసువాళ్లు అమోఘమైన సర్టిఫికేటు, ఇచ్చారు. మరో కొత్త కంపెనీలో పెద్ద జీతంమీద చేరబోతున్నాను ఈ సర్టిఫికేటు, టెస్టిమోనియల్సు - నాలుగేసి కాపీలు, అప్లికేషన్ రెండు కాపీలు కొట్టిపెట్టండి"

అంతా అనుకున్నట్టు క్షణంలో సవ్యంగా జరిగిపోయింది

ఈసారి కృష్ణవేణి ఆశ్చర్యపోలేదు కాని, నన్నభినందించి, ఆశీర్వదించింది